The Department of Telugu in association with IQAC Celebrates **"Telugu Language Day"** on the account of Gidugu Rammurthi Birthday **on 29th August, 2023.** For this event we invite a chief guest Sri Gabbita Durga Prasad President of Sara Bharathi Sahithya Samskruthika Samstha Vuyyuru.









# ప్రజాకాంక్ష

## ఏ.జి, ఎస్.జి కళాశాలలో ఘనంగా తెలుగు భాష దినోత్సవం

ఉయ్యూరు (ప్రజాకాంక్ష – రమేష్) ఆగస్ట్ 29: తెలుగు భాష దినోత్సవం, కళాప్రపూర్ణ గిడుగు రామమూర్తి జయంతి వేడుకలు మంగళవారం స్థానిక ఏ.జి %డ% ఎస్.జి కళాశాల సెమినార్ హాల్లో, తెలుగు విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డా.. వి శ్రీరామ్ అధ్యక్షత వహించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతు తెలుగు భాష చాలా గొప్పదని, ఈ భాషలో పరిపూర్ణత సాధిస్తేనే ఇతర భాషలలో పట్టు సాధించగలమని, మాతృభాషలోనే మాట్లాడాలని వివరించారు. కళాశాల స్పెషల్ ఆఫీసరు కె సత్యన్నారాయణ మాట్లాడుతూ తెలుగు భాష గొప్పదనం గురించి, అందులోని చమత్కారం గురించి వివరించారు. ముఖ్య అతిథి గబ్బిట దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ గిడుగు జీవితం గురించి ఆయన గ్రాంథిక భాషావాదులపై భాషోద్యమ ఉద్యమం చేసి విజయం సాధించారన్నారు. భాషాభివృద్ధి కోసం గిడుగు పిడుగై విజృంభించారని, తద్వార వ్యవహారిక భాషను ప్రామాణిక భాషగా సామాన్యులకు చదువును దగ్గర చేసిన వ్యక్తి మన గిడుగు రామమూర్తి అని వివరించారు. దీనితో పాటుగా మేజర్ ధ్యాన్ చంద్ జయంతి ని స్మరించుకుంటూ, జాతీయ క్రీడా




దినోత్సవం సందర్భంగా ఉపన్యసించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డా.. వి. శ్రీరామ్ స్పెషల్ ఆఫీసర్ కె సత్యన్నారాయణ ఆధ్వర్యంలో తెలుగు డిపార్ట్మెంట్ వారిని, క్రీడాశాఖ అధ్యాపకులను అభినందించారు.

epaper/prajakanksha.in/dt.30-08-23.

MagiCut

# వ్యవహారిక భాషతో.. చదువును దగ్గర చేసిన గిడుగు

**ఎ.జి. అండ్ ఎస్.జి. కళాశాలలో గిడుగు రామ్మూర్తి జయంతి**



మాట్లాడుతున్న గన్నిత దుర్గాప్రసాద్

తోట్లవల్లూరు, ఆగస్టు 29(ప్రభ న్యూస్): స్థానిక ఎ.జి. అండ్ ఎస్.జి. కళాశాలలో మంగళవారం సెమినార్ హాలు నందు కళాప్రపూర్ణ గిడుగు రామ్మూర్తి జయంతి కార్యక్రమాన్ని తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా ఘనంగా నిర్వహించారు. ఈ సభకు వి.శ్రీరామ్ అధ్యక్షత వహించి విద్యార్థుల గురించి మాట్లాడుతూ తెలుగు భాష చాలా గొప్పదని, ఈ భాషలో పరిపూర్ణత సాధిస్తేనే ఇతర భాషల్లో పట్టు సాధించగలమని, ప్రతి ఒక్కరూ మాతృభాషలోనే మాట్లాడాలన్నారు. కళాశాల స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ మాట్లాడుతూ తెలుగు భాష గొప్పదనం గురించి అందులోని సంస్కారం గురించి చక్కగా వివరించారు. ముఖ్యఅతిథి గన్నిత దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి జీవితం గురించి ఆయన గ్రాంధిక భాషా వాదులపై భాషోద్యమం చేసి విజయం సాధించారని తెలిపారు. భాషాభివృద్ధి కోసం గిడుగు పిడుగై విజృంభించారని, తద్వారా వ్యవహారిక భాషను ప్రామాణిక భాషగా సామాన్యులకు చదువును దగ్గర చేసిన వ్యక్తి మన గిడుగు రామ్మూర్తి అని ఆయన వివరించారు. ఆయనతో పాటు మేజర్ ధ్యాన్ చంద్ ను స్మరించుకుంటూ జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఉపన్యసించారు. ఈ సందర్భంగా పలువురు తెలుగు క్రీడా అధ్యాపకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.